


# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 8-08-2025 పేజీలు : 8

# రహదారులపై రుధిర ధారలు

- జిల్లా కేంద్రంలో నిత్యం ప్రమాదాలు
- ప్రభుత్వ శాఖల మధ్య కొరవడిన సమన్వయం

వరంగల్ : ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, రహదారుల వెంట ఉన్న వ్యాపారుల స్వార్థం, మితిమీరిన రాజకీయ జోక్యంతో జిల్లా కేంద్రం భువనగిరిలో రహదారులు ప్రమాదాలకు నెలవుగా మారుతున్నాయి. పట్టణ రహదారుల నిర్వహణ, ఆక్రమణల తొలగింపు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారుల మధ్య స్పష్టత లేకపోవడమూ ఇందుకు కారణం. దీంతో పట్టణ ప్రధాన రహదారులపై ప్రమాదాలు నిత్యకృత్యం అవుతున్నాయి. పట్టణంలోని రహదారులు రెండు శాఖల పరిధిలో ఉండటంతో వీటి నిర్వహణ ఎవరికీ పట్టనట్టుగా ఉంది. అలాగే కలెక్టరేట్ నుంచి చౌరస్తా వరకు రహదారి ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నాయి. పట్టణ ప్రధాన రహదారులు నేషనల్ హైవే అథారిటీ,ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నాయి. దీంతో ఆ రహదారుల నిర్వహణ, మరమ్మతులు, నియంత్రణ, ప్రమాద ని వారణ చర్యలపై తరచూ ఆయా శాఖల మధ్య భేదాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రహదారుల నిర్వహణపై ఏ శాఖ కూడా ఏ ఒక్క సొంత నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఉంది.దీంతో ఆయా రహదారులు గుంతలమయం అవుతుండటం, రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు పెరుగుతుండటం పరిపాటిగా మారాయి. అయితే ట్రిపుల్ఆర్ పనులు ప్రారంభమైన వెంటనే జాతీయ రహదారి 163ఏ పరిధిలోని రహదారులన్నీ ఆర్‌అండ్‌బీ పరిధిలోకి రానున్నాయి. పట్టణ ప్రధాన రహదారుల నిర్వహణ రెండు ప్రభుత్వ శాఖల మధ్య వివాదానికి కారణం అవుతుండగా, అవే రహదారులపై ప్రజల భద్రత నాలుగు వ్యవస్థల మధ్య గాలిలో దీపంలా మారింది.



### వంద రోజుల కార్యాచరణలో భాగంగా

## భువన్ సర్వే చేపట్టండి



8 లో..

- నగర మేయర్ గుండు సుధారాణి
- రెవెన్యూ అధికారులు, సిబ్బందితో నీటి పన్ను వసూళ్ల పై సమీక్ష

### ఎన్నికల ముందు ఇచ్చిన పెన్షన్ల పెంపు

## హామీని అమలుచేయాలి

మంద కృష్ణ మాదిగ

8 లో..



## ఆర్ఎంపి వైద్యానికి చిన్నారి బలి






**మరిపెడ,ఆగస్టు07(ప్రజాజ్యోతి):** ఓ ప్రథమచికిత్సకేంద్రం ఆర్ఎంపివైద్యంతో ఓ చిన్నారి ప్రాణం పోయిందని సభ్యులు ప్రథమ చికిత్స కేంద్రం వద్ద ధర్నా చేశారు. వివరాల్లోకి వెళితే అయింట్ మెంట్, టాబ్లెట్స్ చిన్నారిమింగిందని తీసుకువస్తే చికిత్స చేసిచిన్నారి బాలిక మృతికి కారణమయ్యాడు.ఈ ఘటనమహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంఉల్లేపల్లి గ్రామంలో గురువారం జరిగింది.ఉల్లేపల్లి గ్రామానికి చెందిన కొలిచెల్మమల్సూరు, మహేశ్వరి దంపతులకు ఓకుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. కుమార్తెకొలిచెల్మ మనిదీప(3) చిన్నారి వరసకుసోదరుడు అయిన వ్యక్తికి గాయమైతే మందులుతెచ్చి ఇంట్లోఉంచారు.చిన్నారిఆడుకుంటూవెళ్లి ట్యాబ్లెట్లు మింగి,అయింట్మెంట్ తిన్నది.గమనించిన కుటుంబ సభ్యులుహుటాహుటినమరిపెడ మున్సిపాలిటీకేంద్రంలోనిరవిప్రథమచికిత్సకేంద్రానికితీసుకొచ్చారు.పాపను పరీక్షించిన ఆర్ఎంపీ రవి ఏం పర్వాలేదంటూ చికిత్స చేసి బుధవారం సాయంత్రం ఇంటికి పంపించగా,రాత్రి 10 గంటలకు మరోమారు చిన్నారి చికాకు చేయగా కుటుంబ సభ్యులు సదరు ఆర్ఎంపీ రవికి కాల్ చేయగా క్లినిక్ తీసుకురమ్మన్నాడు.మళ్లీ చిన్నారికి ఇంజక్షన్ వేసి రాత్రి సుమారు 10 గంటలకు ఇంటికి పంపారు. తెల్లవారుజామున చిన్నారికి ఉలుకు పలుకు లేకపోవటంతో తల్లిదండ్రులు మళ్లీ తీసుకురాగా పరిస్థితి విషమించిందని ఖమ్మం తీసుకువెళ్లమని ప్రయివేటు వాహనం పురమాయించి ఉదయం 8 గంటలకు పంపగా మార్గమధ్యంలో పాప మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.- **క్లినిక్ వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన..** సభ్యులమూడు మార్లు చికిత్స చేసిన రవి నిర్లక్ష్యం వల్లే పాప మరణించిందని ఆగ్రహంతో కుటుంబ సభ్యులు,బంధువులు ప్రథమ చికిత్స కేంద్రం వద్ద నిరసనకు దిగారు.వచ్చిరాని వైద్యం చేసి చిన్నారి ప్రాణాలుతీశాడంటూ రవిపై దాడికి యత్నించారు.విషయం తెలుసుకున్న పోలీసులు క్లినిక్ వద్దకు చేరుకుని కుటుంబసభ్యులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు.

## తల్లిపాలే బిడ్డలకు దివ్య ఔషధం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ



**వెంకటాపురం ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :**
బిడ్డ పుట్టిన ప్రతి గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి చంద్రకళ అన్నారు.గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం సెక్టార్,పాత్రా పురం-2లో గర్భిణులకు బాలింతలకు,తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ..పసిపిల్లలకు ప్రతి రెండు గంటలకు ఒకసారి పాలు పట్టాలని,ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు.తల్లిపాలు మాత్రమే బిడ్డకు సంపూర్ణ పోషకాహారమని ప్రోటీన్స్,విటమిన్స్,కాల్షియంతో పాటు రోగ నిరోధక శక్తి లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరభద్రవరం సెక్టార్ టీచర్లు,ఆశ వర్కర్లు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ భూములను పరిరక్షించాలి

**తొర్రూరు, ఆగస్ట్ 7 ( ప్రజా జ్యోతి ):**
పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని,వాటిని పరిరక్షించాలని ఆలయ అర్చకులు అలహరి శ్యాంసుందరాచార్యులు కోరారు.గురువారం డివిజన్కేంద్రంలోనిర్వహించినసమావేశంలోశ్యాంసుందరాచార్యులు మాట్లాడారు. 130 సర్వే నెంబర్ లో గల వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన భూములు పలువురు ఆక్రమించి దానిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. 50 ఇండ్ల వరకు అక్రమంగా నిర్మించుకున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆక్రమణలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేవాలయ భూమిలో పురపాలక అధికారులు సంత నిర్వహిస్తున్నారని, డీసీఎంలు నిలుపుతున్నారని, పట్టణ ప్రకృతి వనాలు నిర్మించారని, వీటిని నిర్వహిస్తున్న వారు ఎలాంటి రుసుము దేవాదాయ శాఖకు చెల్లించడం లేదన్నారు. తాను వంశపారంపర్యంగా వేణుగోపాలస్వామి దేవాలయ అర్చకుడిగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తున్నానని గుర్తు చేశారు. ధూప దీప నైవేద్యాలు సొంత ఖర్చులతో చేపడుతున్నానని తెలిపారు. గతంలో తాను దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదుచేసినప్పటికీచర్యలుశూన్యమన్నారు.అన్యాక్రాంతమవుతు



న్న దేవాలయ భూమిలో వేణుగోపాల స్వామి ఆలయం నిర్మించాలని, కళ్యాణ మండపాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మించాలని కోరారు. దాంతోపాటు పట్టణంలోని శివాలయం కు సంబంధించిన 30 ఎకరాల భూమిని సైతం కాపాడాలని కోరారు. దేవాలయ భూముల ఆక్రమణలపై మంత్రి కొండా సురేఖను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ఆలయ భూములను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అర్చకులు గోవర్ధనం రాము, స్థానికులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు సన్మాన కార్యక్రమం

**టేకుమట్ల ఆగస్టు 7 ప్రజాజ్యోతి న్యూస్:**
చేనేత కార్మికుల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల చేనేత విభాగం అధ్యక్షులు పోలు రమేష్,చేనేత సొసైటీ మాజీ చైర్మన్ కోమాకుల రాజేందర్,సీనియర్ చేనేత కార్మికులు దూస వెంకటనర్సయ్య, దూడం రాములు, కోమాకుల హనుమంతు, మచ్చగిరి సారయ్య, తిప్పనవేన దానయ్య, తిప్పనవేణ అంజయ్య, ఏరుకొండ



రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న "కోటా వెంకటాపూర్" గ్రామస్తులు

**సంగెం,ఆగస్టు07(ప్రజాజ్యోతి):**
మండలంలోని కోట వెంకటాపూర్ గ్రామంలో పది రోజుల క్రితం బండకింది క్రాంతికుమార్ కొన్ని రోజుల క్రితం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది.వారికి ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉండగా వాళ్ళ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న గ్రామస్తులు తమ వంతు సహాయంగా 31,000 రూపాయలు అందించడం జరిగింది.అనంతరం గ్రామస్తులకు యాదవ సంఘం కుల పెద్ద మనిషి న్యాల అశోక్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.



## వ్యాస రచన పోటీల్లో ప్రథమ స్థానం పొందిన అక్షిత

**స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 07 ( ప్రజాజ్యోతి) :-**
స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో స్టేషన్ ఘనపూర్ పదవ తరగతి విద్యార్థిని కడమంచి అక్షిత జాతీయ చేనేత దినోత్సవ వ్యాస రచన పోటీలో ప్రథమ స్థానం పొందింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిసరగుండ్ల సంపత్ శాలువాతో సత్కరించిఅభినందించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన పదవ తరగతి విద్యార్థిని కడమంచి అక్షిత కు శుభాభినందనలు తెలియజేస్తూ, జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారనీ, భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత అని, గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చరని. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత




దినోత్సవాన్ని ఏర్పాటుచేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల విద్యాశాఖ అధికారి గోవర్ధన్, ఇప్పగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుజీ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీకాంత్ మరియు ఎం ఆర్ సి సిబ్బంది గిరి, సునీత,జ్యోతి, లవన్ , వెంకటేశ్వర్లు, మమత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం రోజున చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయండి

## పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 7:** పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 రోజున తలపెట్టిన మహా ధర్నా పోస్టర్ ను గురువారం రోజున జిల్లా కేంద్రంలో పి ఆర్ టి యు టి ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 తేదీ నుండి సిపిఎస్ అమల్లోకి వచ్చిందని, పాత పెన్షన్ను రద్దుచేసి కొత్తగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలులోకి వచ్చిన ఈరోజును చీకటి దినంగా అభివర్ణిస్తూ పెన్షన్ లేనటువంటి వెట్టి చాకిరి విధానానికి వ్యతిరేకంగా పిఆర్టియు టీఎస్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ కేంద్రంగా తలపెట్టిన మహా ధర్నాను జిల్లాలోని ఉపాధ్యాయ ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 2004 సెప్టెంబర్ ఒకటవ తారీఖు నుండి మన రాష్ట్రంలో ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలవడం వల్ల ఎందరో ఉద్యోగ ఉపాధ్యాయులు 30 సంవత్సరాల కాలం ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలు అందించి కనీసం ఆసరా పెన్షన్ కంటే కూడా తక్కువ పెన్షన్ తీసుకుని చాలీచాలని పెన్షన్తో బతకాల్సిన పరిస్థితి దాపురించిందని ఇటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని గత 21 సంవత్సరాలుగా ఎన్నో రూపాలలో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ,ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తామని ఇచ్చినటువంటి ప్రభుత్వ హామీని అమలు పరచడమే ధ్యేయంగా పి ఆర్ టి యు రాష్ట్ర సంఘం మరియు గౌరవ పిఆర్టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి సారథ్యంలో చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చే విధంగా పెద్ద ఎత్తున ఈ మహా ధర్నా కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొనాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భూపాల్ పల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపర్తి హరిప్రసాద్, తౌటం స్వామి,రాష్ట్ర బాధ్యులు కామెడీ సతీష్ రెడ్డి సర్దార్ సింగ్ , మండల కార్యవర్గ సభ్యులు రామ్ దన్, పసునూటి శ్రీనివాస్ లతోపాటు తదితర ఉపాధ్యాయులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలి

## ఘనంగా టి.యు.టి.ఎఫ్. ఆవిర్భావ వేడుకలు



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** టి.యు.టి.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేడు నర్సంపేట మండల కేంద్రంలో టి.యు.టి.ఎఫ్.ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.యు.టి.ఎఫ్. మండల శాఖ అధ్యక్షులు సందినేని వేంకటేశ్వర రావు టి.యు.టి.ఎఫ్. పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దార గణేష్ మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆగస్టు '7 -2011లో ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎన్.ఇంద్రారెడ్డి, కోశాధికారి పి.కవిత ఉపాధ్యాయులు పత్తి నరసింహారెడ్డి, బోడ రమేష్, రేపూరి కృష్ణారెడ్డి,అంబటి సత్యనారాయణ రాజు, గుండె లక్ష్మయ్య, అనిరుధ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర పభుత్వం విఫలం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



**ఆత్మకూరు, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్నారు. గురువారం హసన్ పర్తి మండలం చింతగట్టు వద్ద ఆత్మకూరు మండల పారిశుద్ధ్య కార్మికులు మంద కృష్ణ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. తమ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి లో ముఖ్య పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించే దిశగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. 25 వేల వేతనం, ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో తనుగుల నరేష్, గణిపాక శ్రీను, ప్రసన్న, రమ, పద్మ, పూల, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

## బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సిఐటియు)

## - జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య



**మరిపెడ,ఆగస్టు07(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుడు బంధు ఎల్లయ్య(45) గురువారంతెల్లవారు జామునగుండెపోటుతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల కార్మిక లోకం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.గురువారం బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సిఐటియు) యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఎల్లయ్య పార్థిహదేహం పై పూలదండ వేసినివాళులర్పించారు.కాగా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి పసుపులేటి యాదగిరి,నాయకులు సూరబోయిన బిక్షం, కొండ వెంకన్న, దూడపాక రాములు,ఎం ఎల్లయ్య, పి వెంకన్న,చింత వెంకన్న,కే రాంబాబు,టి నారాయణ రెడ్డి,బి రాములు,బి పరశురాములు,శ్రీను, పి నరసింహ,వీరన్న తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

## పెన్షన్ల సాధనకై తరలివెళ్లిన పెన్షన్ దారులు

## పెంచిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటాం

## ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ

## మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ



**ఎల్కతుర్తి ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటామని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ గురువారం ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో హసన్ పర్తి మండలంలోని ఎంటీఆర్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే పెన్షన్ దారుల సన్నాహక సమావేశానికి బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో వికలాంగులకు 6 వేల రూపాయలు వృద్ధులు, వితంతువులు,డయాలసిస్, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు 4 వేల రూపాయల పెన్షన్ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అమలు చేస్తామన హామీ అమలు కాలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆరోగ్యశ్రీ పథకం సాధించుకున్న తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టుతామని పేర్కొన్నారు. ఆగస్టు 13 తేదీన చలో హైదరాబాద్ లక్షలాది మంది వికలాంగులు వృద్ధులు వితంతులతో కూడిన భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు సభ నిర్వహణ జరగకముందే పెంచిన పెన్షన్లు అమలు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు పెన్షన్ల హక్కుల సాధనకై ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పీ యస్ జిల్లా నాయకులు మారుపాక రవి నార్లగిరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ జిలుగుల అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివాస్ ఐలయ్య పవన్ ప్రశాంత్ ఐలమ్మ రమేష్ రాధమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

## "ఇంటింటికి బిజెపి, ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు" కార్యక్రమం

**ఆత్మకూరు, ఆగష్టు 07 (ప్రజాజ్యోతి):** గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం "ఇంటింటికి బిజెపి, ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మకూర్ మండల పరిధిలోని పెంచికలపేట గ్రామంలో శక్తి కేంద్రం ఇన్చార్జ్ సముద్రాల రవి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి బిజెపి - ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు" 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో మార్పురాలే, బతుకులు మారలే అని, కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందూ దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బీఆరెస్ అని, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్ అన్నారు. తమ పదవికాలం ముగిసినా, ఇంకా పెండింగ్ బిల్లులు కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు. కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్ళు,, ఇందిరమ్మ ఇల్లులలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు కౌలు రైతులకు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు. మహిళలకు 2500/- ఆర్థిక సాయం, ఉచిత స్కూటీలు, కళ్యాణలక్ష్మి తులం బంగారం కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు చూస్తున్నరన్నారు. గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ అని ఆయన అన్నారు.సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి పెట్టుబడి సాయం 6000 రూపాయలు అందిచింది బిజెపి కేంద్ర ప్రభుత్వం. అన్నదాతపై



ఎరువుల భారం తీరుస్తూ 40,000/- కోట్ల సబ్సిడీలు అంధిచిన బిజెపి. పండించిన ప్రతి గింజను కొంటూ వరి ధాన్య సేకరణపై 11ఏళ్లలో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించింది బిజెపి. అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల మంది లబ్దిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చింది బిజెపి. గ్రామీణ జీవనోపాధి మెరుగుపర్చుడం కోసం 56 లక్షల మందికి పని కల్పించి 22,000/- కోట్లు వెచ్చించింది బిజెపి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకరమైన మహిళా సాధికారత. గ్రామభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా.. మోదీ సంకల్పం సాకారం కావాలన్న.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలన్నారు. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, బూత్ అధ్యక్షులు ఇలాసాగరపు రత్నాకర్, అల్లే మహేందర్, వేల్పుగొండ రవి, ముదిగిరి మహేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన

**శాయంపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి :** శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నందున శ్రీ మహాలక్ష్మి పంచలోహ ఉత్సవ విగ్రహ ప్రతిష్టపణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాయంపేట గ్రామ పెద్దలు అడ్వకేట్ గట్ల విజయపాల్ రెడ్డి సరోజన దంపతులు, వారి కుమారులు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి దేవాలయంలో



అమ్మవారి పూజల కొరకు తమిళనాడులోని కుంభకోణం నుండి రెండు ఫీట్ల ఎత్తున అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని తెప్పించినట్లు తెలిపారు. ఈ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వరలక్ష్మీ వ్రతం రోజున శుక్రవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఉదయం 11 గంటలకు ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి తెలిపారు.

సాయంత్రమ ఏడు గంటలకు ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతులు

**శాయంపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో కోతుల బెడద మరీ ఎక్కువగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నా అధికారులు వినీ విననట్టు ప్రవర్తిస్తున్నారు. అనేకమార్లు అనేకమందిని కోతులు దాడి చేసి గాయపరిచిన సంఘటనలు చాలా ఉన్నాయి, గ్రామంలో కుక్కల బెడదతోనే తట్టుకోలేకపోతున్న జనానికి కోతుల బెడద తో జనానికి ఏమి చేయాలో పాలుపోవడం లేదు. ఒంటరిగా వెళుతున్న మనిషి కనబడితే పాపం చేతిలో ఏమైనా ఉంటే గుంజుకొని దాడి చేయడం పరిపాటిగా మారింది. గురువారం ఉదయం ఇంటి ముందు తన పనులు చేసుకుంటుండగా ఒకేసారి 20 నుండి 30 కోతులు ధైనంపల్లి సాంబయ్య పై పడి విపరీతంగా కరిచాయి. అక్కడే ఉన్న మహిళ అరవడంతో చుట్టుపక్కల జనాలు రావడంతో కోతులు అతడిని వదిలి వెళ్లాయి,ఎటు చూసినా రక్తమే, అక్కడ భయంకర వాతావరణం నెలకొంది, తీవ్ర గాయాల పాలైన ధైనంపెల్లి సాంబయ్య అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. స్థానికులు వెంటనే 108 కి ఫోన్ చేసి హుటాహుటిన వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. అధికారులు



స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకొస్తా,ఎమ్మెల్యే,




**శాయంపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి:** చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటానని, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో శాయంపేటలో చేనేతను అభివృద్ధి పథంలో తీసుకుపోతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం లో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ సత్యనారాయణ హాజరై చేనేత రంగంలో రాణిస్తూ చేనేతకు గుర్తింపు తీసుకొస్తున్న జిల్లాలోని పలు మండలాలకు చెందిన చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, శాయంపేట మండల కేంద్రంలో పద్మశాలి కులస్తుల కోసం కమ్యూనిటీ భవనాన్ని నిర్మిస్తానని, చేనేత పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటానని, మీరంతా ఐక్యతగా ఉంటూ పద్మశాల అభివృద్ధికి పాటుపడాలని సంఘాల పేరిట కులవృద్ధికి అడ్డు నిలవద్దని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ బొద్దున వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రాంత అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు దిడ్డి రమేష్, కేదాస్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ప్రశాంత్,జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులి కంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్,జిల్లా కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్,చేనేత సహకార సంఘం అధ్యక్షులు మామిడి శంకర్ లింగం, మండల అధ్యక్షులు వంగరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి సామల ధనుంజయ్,మహిళా అధ్యక్షురాలు బాసని శాంత, కేదాసి రాకేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్, పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించాలి

## ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్,



**శాయంపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి :** విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు భోజనం అందించాలని ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర హాస్టల్, కేజీబివీ హాస్టల్ ఎస్సి వెల్ఫేర్ బాలికల హాస్టల్స్ నీ ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్ పరిసరాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా టాయిలెట్స్, బాత్ రూములు సరిపడా ఉండేలా చూడాలన్నారు. మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్యను అందించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్స్ లో ఉండి చదువుకుంటున్న విద్యార్థుల పక్షాన ఉండాలని సూచించారు.హాస్టల్స్ లో నాసిరకం భోజనం పెట్టడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. విద్యార్థులతో మరియు ఉపాధ్యాయుతో మాట్లాడగా కొన్ని సమస్యలు ఉన్నాయని వారు చెప్పడంతో స్థానిక ఏమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ఫోన్ చేసి విద్యార్థులకు సమస్యలు ఉన్నాయని తెలియజేయడంతో సానుకూలంగా ఏమ్మెల్యే స్పందించడం జరిగిందనీ త్వరలోనే హాస్టల్స్ నీ సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిస్కరిస్తాను హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ వంశీ తిరుపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర ని జయప్రదం చేయండి

### ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పొడి శెట్టి గణేష్,



**శాయంపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి:** 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము మరియు నెలకు 25,000 పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఉద్యమకారుల పోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల హామీలను విస్మరించడమే కాకుండా, తెలంగాణ ఉద్యమకారుల యోగక్షేమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఉద్యమకరులలో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది అన్నారు. ఈ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయడం కోసం తెలంగాణ ఉద్యమక రూల ఫోరం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు మార్లు మెమొరాండాలు సమర్పించడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయినా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో,ఉద్యమకరూలు మరింత బలంగా తమ హక్కుల కోసం పోరాడే నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 11 న మహా పాదయాత్ర నిర్వహించబడుతుంది. ఈ పాదయాత్ర హన్మకొండ వేయి స్తంభాల గుడి నుండి ఏకశిలా పార్క్ వరకు ఘనంగా నిర్వహించబడనుంది. కావునఈ పాదయాత్రలో తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని మన గళాన్ని, మన నినాదాన్ని ప్రభుత్వం వరకు తీసుకెళ్లాలని, మన హక్కుల కోసం సమైక్యంగా నిలవాలని తెలంగాణ ఉద్యమకుల ఫోరం పిలుపునిచ్చిందన్నారు.

## ప్రజలు కోరిన విధంగా సమాచార హక్కు చట్టం క్రింద సమాధానం అందించాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి




**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** ప్రజలు కోరిన విధంగా సమాచార హక్కు చట్టం క్రింద సమాధానం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం ను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతకుముందు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహిసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లు పూల బోకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వన మహోత్సవం ను పురస్కరించుకొని మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. ఆర్టిఐ క్రింద ప్రజలు కోరిన సమాచారం అందించుటలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పరిచారు. సిబ్బంది ధైర్యంగా ఉండాలని ఆర్టిఐ కి భయపడరాదన్నారు.జాప్యంచేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని 30రోజులగడువుఉంటున్నందున ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. తక్కువ సమాచారం ఉంటే త్వరగా ఇచ్చేందుకుచర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో జవాబుదారీ తనం పెంచేందుకు పారదర్శకతతో పనిచేసే విధంగా సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిజిస్టర్ లను నిర్వహించాలన్నారు. అదే విధంగా మూడు నెలలకు ఆరు నెలలకు ఇచ్చే నివేదికలను నిర్ణీత సమయానికి అందజేయాలన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యతను చాటుదాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యతను చాటుదామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆగస్టు 07 జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 07 న మనం జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటామని, 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, ఈ రోజు భారతీయ చేనేత పరిశ్రమలో పని చేస్తున్న లక్షలాది కార్మికుల కృషికి, నైపుణ్యానికి ప్రోత్సాహం అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు. భారతదేశపు చేనేత రంగం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమని, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తూ, స్వావలంబనకు మార్గం వేసే ఈ రంగం, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మనమందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేతను ప్రోత్సహించాలన్నారు. నేతన్నల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి చాడేశ్వరి జిల్లాలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వేద పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**శాయంపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి :** మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు పాఠశాల హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండే విద్యార్థులకు బంధాలు బంధుత్వాలపై అవగాహన కలిగే విధంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి, సౌందర్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంత ఇంటికి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ భూక్య సమ్మయ్య



**రాయపర్తి ఆగస్టు 7 ప్రజాజ్యోతి:**పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారంఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలోపాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగ రాయపర్తి మండలం,బాలు నాయక్ తండాకు చెందిన భూక్య పద్మ సుక్య దంపతులకు మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య ఈ కార్యక్రమంలోభూక్య వీర, భూక్య లింగ, పనగాని సాయిలు, భూక్య సురేందర్,భూక్య ధరమ్ సింగ్, భూక్య నవీన్,భూక్య శీను, గుగులోత్ రూప్ సింగ్, రమేష్, మరియు స్థానిక నాయకులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**పరకాల, ఆగస్టు 07,(ప్రజా జ్యోతి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు(ఆగస్టు1 నుండి7 వరకు) పురస్కరించుకొని ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నాగారం సెక్టార్ లక్ష్మీపురం గ్రామంలో నాగారం సెక్టార్ సూపర్వైజర్ జె. రాణి ఆధ్వర్యంలో తల్లిపాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిడ్డకు పుట్టగానే గంటలోపు ముర్రు పాలు పట్టించడం యొక్క ప్రాముఖ్యత , ముర్రుపాలు వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలు. ముర్రుపాలలో కొలెస్ట్రం అనే పదార్థం ఉంటుందని అవి తాగించడం వల్ల బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరిగి అనారోగ్యాలు కలగ కుండా ఆరోగ్యంగా ఉంటారని, శిశు మరణాలు జరగకుండా ఉంటాయని పుట్టిన గంటలోపే మురుపాలు తాగించాలని ఇతర పాలు తాగించ కూడదని, బిడ్డకు ఆరు నెల వరకు కేవలం తల్లిపాలు తాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారంగపాణి, ఉపాధ్యాయురాలు లత, అంగన్వాడీ టీచర్స్ ప్రవంతి, సవిత ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు తల్లులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ మీడియా సమావేశం

**మాజీ ఎమ్మెల్యే రాజయ్య ను విమర్శించే అర్హత అని**

**మండిపడ్డ శ్రీనివాస్ గౌడ్**



**లింగాల గణపురం, ఆగస్టు, 7 (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ వద్ద బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసే నాయకులు లింగాల గణపురం మండల నికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి చేశారో తెలియజేయాలని గత ప్రభుత్వంలో మంజూరైన జీడికలు జనగామ రోడ్డు పై మెరువులుగా దిద్ది తమ ఖాతాలో వేసుకుంటున్నారని తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిపించిన తాటికొండ రాజయ్య ఆరోజు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజల అభివృద్ధి కొరకు పదవి త్యాగం చేసి ఉద్యమ జెండాను ఎత్తుకున్న నాయకుడు మా రాజయ్య అని నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలను నాయకులుగా చేసిన వారిపై ఈరోజు అనుచిత వ్యాఖ్యలు చేయడం మీకు చేసిన మేలు మరవడం సరికాదని అన్నారు.జనగామ నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తులు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాజయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని జనగామ జిల్లా ఏర్పాటుకు జాతీయ చేసిన కృషిని ప్రజలు ఎన్నడూ మరవరని కడియం శ్రీహరి మెప్పుకోసం రాజయ్య పై బురదజల్లే నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీలోనే కొండా మురళి మాట్లాడిన మాటలు ఏ నాయకులు ప్రజలు మరువలేదని మరొక్కసారి గుర్తు చేస్తున్నామని త్యాగానికి మారుపేరైన మాజీ ఎమ్మెల్యే రాజయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇకపై సహించేది లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు చౌదర్పల్లి శేఖర్, ఎదునూరి వీరన్న గండి యాదగిరి, గణేష్, విష్ణు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రాఖీ పండగ వేడుకలు

**అన్నాచెల్లెళ్ల అనుబంధం జన్మజన్మల బంధం**

**వేడుకలో పాల్గొన్న ప్రిన్సిపల్ ఆర్.విజయ**





**ఎల్కతుర్తి ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున ముందస్తు రాఖీ పండుగ వేడుకలు పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రాఖీలు కట్టించుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.రాఖీ అంటే రక్షాబంధన్ అని అక్కకి అన్న చెల్లికి తమ్ముడు సోదర భావంతో అందరూ కలిసిమెలిసి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు అన్నాచెల్లెళ్ల అనుబంధం జన్మజన్మల బంధం కలిసికట్టుగా ఉండాలని ఈ రాఖీ పండుగ నిదర్శనమని తెలిపారు ప్రతి ఒక్కరూ రాఖీ పండుగ వేడుకలు మంచిగా జరుపుకోవాలని తెలియజేశారు విద్యార్థులు అందరూ రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.విజయ. ఉపాధ్యాయురాలు సరేష్మ. ఉషారాణి. ప్రేమలత. రమాదేవి. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంతో నేల, నీటి కాలుష్యం తగ్గించవచ్చు

**జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్**




**దామెర, ఆగష్టు 07 (ప్రజాజ్యోతి):** నానో యూరియా వాడకంతో నేల మరియు నీటి కాలుష్యం తగ్గించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ రైతులకు తెలిపాడు. గురువారం హనుమకొండ జిల్లా దామెర మండలం ఉరుగొండ గ్రామంలో నానో యూరియా పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నానో యూరియా ప్రయోజనాలు వివరించడం జరిగింది. అధిక శాతం శోషణ సామర్థ్యం సాంప్రదాయ యూరియా కేవలం 30 శాతం వరకు మాత్రమే మొక్కలు గ్రహిస్తే, నానో యూరియా సుమారు 80-90 శాతం వరకు మొక్కల ద్వారా శోషించబడుతుంది. ఖర్చు తగ్గింపు ఒక లీటర్ నానో యూరియా సుమారు 45 కిలోల యూరియాకు సమానంగా పనిచేస్తుంది. దీని వల్ల రైతులు ఎరువులపై ఖర్చు తగ్గించు కోగలుగుతారు. పర్యావరణ పరిరక్షణ కు ఉపయోగం కలుగుతుంది. మితంగా ఉపయోగించడం వల్ల నేల మరియు నీటి కాలుష్యం తగ్గుతుంది. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలు తగ్గించడంలో ఇది తోడ్పడుతుంది. సులభంగా నిల్వ చేసుకునే వీలు ఇది సుమారు 500 మిల్లీలీటర్ల సీసాలో అందుబాటులో ఉంటుంది. తక్కువ స్థలంలో ఎక్కువ స్టాకును నిల్వ చేసుకోవచ్చు. వృద్ధి మరియు దిగుబడి ఎక్కువ, మొక్కలకు అవసరమైన నత్రజని తగిన స్థాయిలో అందడంతో మొక్కల వృద్ధి మెరుగవుతుంది మరియు దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు రైతులను నానో యూరియా సాంకేతికతను స్వీకరించి, శాస్త్రీయంగా పంటలలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఏఓ టెక్నికల్ ఏవో కమలాకర్, దామెర ఏవో అల్లే రాకేష్, ఊరుగొండ ఏఈవో అరుణ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుతో పేదవాడి ఇంటి కల నెరవేరింది



**పరకాల, ఆగస్టు 07,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో స్థానిక శాసనసభ్యులు రేవూరి. ప్రకాష్ రెడ్డి సహకారంతో ఎస్సీ కాలనీలో కోడెపాక. లావణ్య నాగరాజులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన పరకాల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొచ్చు కోమల, బొచ్చు జెమిని, బొమ్మకంటి చంద్రమౌళి, వార్డు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## చిరంజీవిని ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 07,(ప్రజా జ్యోతి):**మడికొండ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మనువరాలు (కూతురు కుమార్తె) చి. నామిరెడ్డి ఆధ్య నూతన ఫలపుష్ప వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రం రెడ్డి కాంగ్రెస్ నాయకులు.

## పెరిక వేడుకలో విద్యుత్తు అధికారులు రైతులతో పొలంబాట






**గాయ పర్తి , ఆగస్టు 7 ,ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికవేడు గ్రామంలో గురువారం ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ తెలంగాణ ఆపరేషన్ డివిజన్ వరంగల్ రూరల్ రాయపర్తి సెక్షన్ విద్యుత్తు శాఖ అధికారుల పొలం బాట కార్యక్రమాన్ని రాయపర్తి సెక్షన్ లోని పెరిక వేడు గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ పోలం బాట కార్యక్రమంలో వినియోగదారులకు భద్రత గురించి అవగాహన , కల్పించారు. మరియు పెరికేడు గ్రామంలోని ఎస్ ఎస్-9, 63 కే వి ఎ ట్రాన్స్‌ఫార్మర్‌లో 6 ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి సరిదిద్దారు. ఈ కార్యక్రమంలో భాగంగా కింది ప్రమాదకరమైన ప్రదేశాలను సరిదిద్దారు.లూజ్ లైన్‌లో 3 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేశారు. 2 నం కొత్త సిఐ ఎర్త్ పైపులు ఏర్పాటు చేశారు.ఏ బి స్విచ్ మరియు డి టి అర్ స్ట్రక్చర్ సరిదిద్దారు.5 లూజ్ స్పాన్‌లను సరిదిద్దారు.8 నం సిపివిసి స్పేసర్‌లను లూజ్ లైన్‌లలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ టెక్నికల్ ఆనందం, డి ఈ ఆపరేషన్ బిక్షపతి, ఏ డి ఈ నటరాజ్, ఏ ఈ రవళి, సబ్ ఇంజనీర్ విక్రమ్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై తిరంగా జెండా ఎగరాలి



**వరంగల్ సిటీ, ఆగస్టు07(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ మండల స్థాయిలో వరంగల్ తూర్పులోని రంగశాయిపేటలో గురువారం ఖిల వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోకె వెంకటేష్ మాట్లాడుతూ ఆగస్టు 10,11తేదీలలో మండల స్థాయిలో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలి. కనీసం ఒక విగ్రహం, వీలైనన్ని విగ్రహాలు, అమరవీరుల స్మారక చిహ్నాలు, విగ్రహాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి పుష్పాంజలి ఘటించాలి. ప్రతి మండలంలో యువమోర్చా ఆధ్వర్యంలో 'తిరంగ యాత్ర' నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో అన్ని మోర్చాల మరియు వివిధ స్థాయి నాయకులు తప్పక పాల్గొనాలి. ఆగస్టు 13 నుండి 15 వరకు కోట్లాది దేశ ప్రజలతో పాటు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు, భవనాన్ని సందర్శించి, వారు హర్ ఘర్ తిరంగ లో భాగస్వాములయ్యేలా చూడాలి. ఈ కార్యక్రమాల్లో పిల్లలు పాల్గొనేలా చూడాలి. తద్వారా వారిలో జాతీయ సమైక్య భావన పెంపొందుతుంది. ఆగస్టు 15 ప్రతి మండలంలో బూత్ స్థాయిలో జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పక పాల్గొనాలి. పై కార్యక్రమాలకి సంబంధించిన ఫోటోలు నమో మరియు సరళ పోర్టల్ అప్లోడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ మోహన చారీ, కో- కన్వీనర్ చంద్రమోహన్ మండల ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాజు కుమార్, కర్నె వాసుదేవ్ మండల ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ మోడల్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 07:**గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు రక్షాబంధన్ సందర్భంగా గణపురం గ్రామానికి చెందిన మాదాసు మొగిలి, యోగ గురువు కుమార్, కండే రవి పాల్గొని విద్యార్థులకు రక్షాబంధన్ యొక్క విశిష్టతను తెలుపుతూ నేటి సమాజంలో విద్యార్థిని, విద్యార్థులు ఏ విధంగా ఉండాలో వివరించారు. ఈ సందర్భంగా రాఖీలు ఒకరికి ఒకరు కట్టించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** తల్లిపాలు శిశువులకు శ్రేయస్కరమని, బిడ్డకు అవసరమైన పోషకాలు లభిస్తాయని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, ముర్రు పాలు పట్టించిన పిల్లలు ఆరోగ్యంతో పాటు మేధస్సు ను కలిగి ఉంటారని, తహసిల్దార్ కోలా చంద్రమోహన్, మెడికల్ ఆఫీసర్ భారతి అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొడకండ్ల గ్రామ స్థాయిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీలు, భాలింతలు, తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా పిల్లలకు సూపర్వైజర్ సరళ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు తస్లీం, అంగన్వాడీలు, వైద్య సిబ్బంది, ఆయాలు, ఆశ వర్కర్లు, గర్భిణీ లు, బాలింతలు, పిల్లలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.



## గొట్లకొండ తండాలో సంస్కృతి శోభ - పెద్ది స్వప్న ఉపన్యాసం ఆకట్టుకుంది

**నెక్కొండ,ఆగస్టు 7 ప్రజా జ్యోతిః**

నెక్కొండ మండలం గొట్లకొండ తండాలో జరిగిన తీజ్ పండుగ వేడుకలు స్థానికులను, అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న హాజరయ్యారు. ఆమె రాకతో గిరిజనుల ఆనందం రెట్టింపైంది. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతులతో కలిసి పెద్ది స్వప్న పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న మాట్లాడుతూ, గిరిజన సంస్కృతికి తీజ్ పండుగ ఒక అద్దం వంటిదని అభివర్ణించారు. ప్రస్తుత తరంలో చాలామంది ఆధునిక పోకడల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, తమ సంప్రదాయాలను, మూలాలను మర్చిపోకూడదని ఆమె గట్టిగా పిలుపునిచ్చారు. ఈ వేడుకల ద్వారా సంస్కృతిని భావితరాలకు సజీవంగా అందించవచ్చని ఆమె నొక్కి చెప్పారు. ఆమె ప్రసంగం సభికులను ఎంతగానో ఆలోచింపజేసింది. తన ఉపన్యాసం అనంతరం, ఆమె తండా మహిళలతో కలిసి నృత్యాలు చేస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు



కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, ధోనికాల సారంగపాణి, నెక్కొండ ఉపసర్పంచ్ వీరభద్రం, సీనియర్ నాయకులు బక్కి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ సర్పంచ్ వెంకన్న, ముఖ్య నాయకులు దేవేందర్, నెక్కొండ సోషల్ మీడియా ఇంచార్జి చెరుకు లెనిన్, ఇతర నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిసింది.

## సంపూర్ణ అక్షరాస్యత ఉల్లాస్ లక్ష్యం

### రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 07:**

సంపూర్ణ అక్షరాస్యత ఉల్లాస్ లక్ష్యం మని అక్షరాస్యత ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితం లో కీలకమని సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమం ఉపయోగపడుతుందని రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి అన్నారు మండలంలోని చెల్పూర్ ఉన్నత పాఠశాల లో ఉల్లాస్ జిల్లా స్థాయి ఒక రోజు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ సి ఎం ఓ సామల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి మాట్లాడుతూ వయోజనులకు అన్ని రంగాలలో అవసరాలను అభిరుచులను సంతృప్తి పరచేలా వయోజన విద్య ఉపయోగ పడాలని బాల్యం లో పొందలేక పోయిన ప్రాథమిక విద్యకు ప్రత్యామ్నాయంగా అందించేదే వయోజన విద్య అని కేంద్ర ప్రభుత్వం నవ భారత సాక్షరత కార్యక్రమం లో భాగంగా ఈ ప్రోగ్రాం రూపుదిద్దు కుందని శిక్షణ లో నేర్చుకున్న అంశాలని మండల స్థాయిలో ఉన్న మహిళా సంఘాలకు వారిద్వారా చదువు రాని వారికి చదువు నేర్పించాలని తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజ లో నిలపాలని అన్నారు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ మాట్లాడుతూ మన రాష్ట్ర భాషా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా వుల్లాస్ భోధనాబ్యాసన సామాగ్రి రూపొందించారని చదువు నేర్చుకున్న



వారికి సర్టిఫికెట్ ఇచ్చి ఉన్నత చదువులు కొనసాగేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తానని అన్నారు అనంతరం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కి చెందిన అడ్మిషన్స్ గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సమావేశం లో వయోజన విద్య లైజనింగ్ అధికారి వేణుగోపాల్ చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ జిల్లా రిసోర్స్ పర్సన్స్ అనిల్ కుమార్ చిట్టి రెడ్డి కిషన్ రెడ్డి ఆయా మండలాల రిసోర్స్ పర్సన్స్ కుసునపు కిరణ్ కుమార్ కామిడి సతీష్ రెడ్డి కొండ పర్తి హరి ప్రసాద్ అర్జున్ పెండెం మధుసూదన్ తిరుపతి కుమార్ స్వామి రామ్ ధన్ ప్రతాప్ కిరణ్ కుమార్ రాజేందర్ భీమన్న ఆనంద్ హిమ బిందు లు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 07:**

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఎరువులనిల్వ వివరాలు పరిశీలించి ఎరువుల విక్రయ నిర్వహణ ను తనిఖీ చేశారు. పట్టాలు లేని



రైతులకు ఆధార్ కార్డ్ నంబర్ నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు.ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన పడొద్దని, అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు అనంతరం గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించి వైద్యసౌకర్యాలు. ఔషధాల నిల్వలు,రోగులకు ఇచ్చే సేవల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు. ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు.జ్వరం ప్రబలిన ప్రాంతంలో వైద్య కేంద్రాలు నిర్వహించాలని, ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలుఅందించాలని సూచించారు.ఈ సందర్భంగా ల్యాబ్, మందుల గది,జనరల్ వార్డులను పరిశీలించారు.ప్రహరి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, వ్యవసాయ శాఖ ఏఓ ఐలయ్య, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లో ముందస్తు రాఖీ వేడుకలు

**ములుగు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు ప్రేమతో రాఖీ కట్టిన సీతక్క**



**కొత్తగూడ ఆగస్టు 7(ప్రజాజ్యోతి):**
అధికారిక సమావేశాల నిమిత్తంగా ఢిల్లీలో ఉన్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోదరభావంతో రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా, నాయకులకు స్వయంగా రాఖీ కట్టి, వారిని ఆశీర్వదించి, సోదర సోదరిమణుల మధ్య బంధాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం కోసం అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న సీతక్క, వ్యక్తిగతంగా సోదరులపై చూపుతున్న ప్రేమను ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. "రాఖీ కేవలం ఓ పండుగ మాత్రమే కాదు. ఇది కుటుంబ బంధాలను, నమ్మకాన్ని, పరస్పర బాధ్యతను గుర్తు చేసే ప్రత్యేకమైన రోజు. అందుకే ముందుగానే నా ప్రాంత నాయకులకు రాఖీలు కట్టడం జరిగింది" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు సీతక్క ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యా- వైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి

**రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి:మార్త నాగరాజు**




**నర్సంపేట, ఆగస్టు 7( ప్రజా జ్యోతి):**
విద్యా. వైద్య రంగాన్నీ ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని ఏఐఎఫ్డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని నర్సంపేట డివిజన్ కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మార్త నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది.విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేడ చెవిన పెడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని వారు అన్నారు. చివరికి మంత్రులు ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య, వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందనిద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కళ్ళేపెల్లి రాకేష్ ఓ. దినేష్ ,ఎండీ సమీర్ ,ఎండీ ఖాసిం. జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల కార్యాచరణలో భాగంగా భువన్ సర్వే చేపట్టండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- రెవెన్యూ అధికారులు, సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై సమీక్ష**



**వరంగల్ సిటీ, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):**
వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా భువన్ సర్వే చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో నీటి పన్ను వసూళ్ల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, పి ఓ ఎస్ మిషన్ లకు ట్రాకింగ్ వ్యవస్థ ఉంటే ఐసిసి కేంద్రానికి అనుసంధానం చేయాలని వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా భువన్ సర్వే చేపట్టాలని, గత 5 సం.ల నుండి పేరుకు పోయిన రూ.48 కోట్ల నీటి పన్ను లు బకాయిలను ఆయా ప్రాంతాలు, బిల్ కలెక్టర్ ల వారిగా వసూళ్లు చేపట్టాలని, కమర్షియల్ నల్లా కనెక్షన్ లను గుర్తించి వాటి బకాయిలు వసూళ్ళు చేయాలని, నీటి సరఫరాకు సంబంధించి కార్పొరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు 300 మంది పన్ను బకాయిదారులను గుర్తించి వారిని పన్నులు చెల్లించేలా చూడాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్ ఓ లు శ్రీనివాస్, షహజాది బేగం, ఐటి మేనేజర్ రమేష్, ఆర్ ఐ లు, బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన పెన్షన్ల పెంపు హామీని అమలుచేయాలి

**మంద కృష్ణ మాదిగ**





**హసన్ పర్తి, ఆగస్ట్-07(ప్రజాజ్యోతి):**
వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్ పెంచాలన్న డిమాండ్‌తో హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి, మండలంలో వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సభ జరిగింది. ఎం.టి.ఆర్ గార్డెన్‌లో జరిగిన ఈ మహాసభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై ప్రసంగించారు.తెలంగాణలో పెన్షన్లు పెంచకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే తెలంగాణలోనూ వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులకు రూ.4000, కండరాల క్షీణత, ఇతర తీవ్రమైన రోగులకు రూ.15000 పెన్షన్ ఇవ్వాలన్న హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి" అన్నారు.ప్రభుత్వం మౌనంగా ఉంటే, ఆగస్ట్ 13న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో లక్షలాది మంది పాల్గొనబోయే మహాగర్జన సభ ద్వారా ప్రభుత్వం తలకిందులయ్యేలా చేస్తామన్నారు. పేదలకు న్యాయం జరగకపోతే, ప్రతిపక్షాలు కూడా బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సభకు వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూడల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఇతర ముఖ్యులుగా వైకె విశ్వనాథ్ మాదిగ, కందుకూరి సోమన్న మాదిగ, గద్దల సుకుమార్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, ఆరేపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర పెల్లి గ్రామంలో వీధిలైట్లు స్తంభాలు ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ ఆర్



**రాయపర్తి ఆగస్టు 7 ప్రజా జ్యోతిః**
పేదల పెన్నిధి నిరుపేదల ఆశాజ్యోతి, సేవే పరమావళిగా పనిచేస్తున్న ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి గురువారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోస్థానిక నాయకులు, ఎస్సి కాలనీలో ప్రజల వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త కరెంటు స్తంబాలు వేయించి, వీధి లైట్ లను అమర్చి, ప్రారంభించిన....ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యకనరాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రామ్ చందర్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట యాకయ్య, సదా శ్రీనివాస్, గుడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, పెద్దగోని జీవన్, బల్లెం యాదగిరి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, ప్రవీణ్,స్థానిక నాయకులు అయిన గూబ ఎల్లయ్య, పోతుల కొమురు మాళ్ళు, పొన్నం కుమార్, ఇంతలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.